

# వెలుగు వెనక

## — పి. వి. పార్థసారథి

ఆ వచ్చిన కుర్రాడు రాఘవయ్య మాస్టారికి బొత్తిగా తెలీదు. అలా అని ఆ కుర్రాడి మొఖంమీద అనలేదు మాస్టారు. ఆ కుర్రాడే అన్నాడు, 'తన పేరు రామం' అనీ, 'తను ఫలానా సంవత్సరంలో, ఫలానా ఊళ్ళో మాస్టారి దగ్గర రెండో తరగతి చదివేన'నీను. రాఘవయ్య మాస్టారికి గుర్తు లేదు ఫలానా సంవత్సరంలో, ఫలానా ఊళ్ళో పని చేసినమాట నిజమేగాని, అప్పుడు ఈ రామం తనవద్ద రెండు చదివింది నిజమో కాదో మాస్టారికి గుర్తులేదు. మౌనంగా రామం చెప్పేది విన్నారు.

“నేను ఎమ్. బి. బి. యస్. చదివానండి” రామం అన్నాడు.

“సంతోషం!” అన్నారు మాస్టారు— తన దగ్గర రామం రెండు చదివే ఉంటే తన విద్యార్థి డాక్టరు అయినందుకు కొంచెం గర్వపడుతూ.

“హౌస్ సర్జన్సీ కూడా అయిందండి!”

“...సం!”

“ఏ ప్రభుత్వోద్యోగానికీ దరఖాస్తు చేయలేదండి!”

“అవకాశాలు లేకనా?” అన్నారు మాస్టారు.

“కాదండి. ఈ ఊళ్ళో ప్రాక్టీసు పెడదామనండి!”

ఈసారి మాస్టారికి ఆశ్చర్యంతో మాటలు రాలేదు.

రామం ప్రస్తుత విద్యా విధానం గురించి, నిరుద్యోగం గురించి ఇంకా రకరకాల అంశాలు గురించి చర్చించి, కారణంగా ఆ గ్రామంలో ప్రాక్టీసు పెట్టాలనుకొంటున్నట్లు తెలిపాడు.

రామం ఆలోచనా సరళికి మాస్టారు ముగ్ధులయ్యారు.

ప్రతి విద్యావంతుడూ రామంలా ఆలోచిస్తే దేశంలో నిరుద్యోగ రాక్షసి ఓడించటమేగాక, మారుమూల గ్రామసీమలకు విద్యాధికులవల్ల లభ్యమయ్యే సహాయాన్ని, తద్వారా సమాజ శ్రేయస్సు గురించి చర్చిస్తూ, ఇంకా అనేక విషయాలు ముచ్చటిస్తూ చివరగా రామంలాంటి అభ్యుదయ భావాలుగల యువకులకు తనలాంటి వారి సహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు మాస్టారు.

రాఘవయ్య మాస్టారు ఆమాటలను మాటల్లోనే గాకుండా చేతల్లో కూడా చూపించి, ఆసాయంత్రం రామాన్ని మునసబుగారి వద్దకు తీసుకు వెళ్ళారు.

మునసబును చూసి రామం ఆశ్చర్యపడ్డాడు.

మునసబు — అంటే పుస్తకాల్లోనూ, సినిమాల్లోనూ చూపించే మునసబులా బుర్రమీసాలు, బానలాంటి బొజ్జ, పాదాల క్రింద పొరాడే పంచె, జరీకండువా — లాంటివన్నీ ఉన్న వ్యక్తే మునసబు అని, మునసబుకో రూపం ఏర్పరచుకొన్నాడు రామం.

కాని ఈ మునసబు టెరీకాటన్ — స్పోర్ట్సు బనియన్‌తో, నిగ నిగలాడే నిండు మొఖంతో మిలమిలా మెరుస్తూ పిసి కదా

నాయకుడిలా ఉన్నాడు. తన మనసులోని మునసబుకు, తనకు ప్రత్యక్షంగా ఉన్న మునసబుకు ఏవీ సంబంధం లేదనుకున్నాడు రామం.

అంతేకాదు, 'మునసబు క్రూరాడే క్రూర మునసబు!' అని కూడా అనుకొన్నాడు రామం.

డాక్టరు మునసబును 'క్రూర మునసబు' అనుకొన్నట్లుగానే మునసబు కూడా డాక్టర్ని, 'డాక్టరుకు పెద్ద వయసు లేదు క్రూరాడే. క్రూరడాక్టరు!' అని అనుకొన్నాడు.

తమ ఊళ్ళో క్రూర డాక్టరు ప్రాక్టీసు పెడుతున్నందుకు క్రూర మునసబుగారు చాలా సంతోషించటమే గాక తన అండదండలు ఎప్పుడూ ఉంటాయని అభయ హస్తమిచ్చారు.

దాన్ని చూసి రామం చాలా సంతోషించాడు.

ఈ ముక్క ఆనోటా ఈనోటా గ్రామం అంతా పాకింది. గ్రామస్థులు డాక్టర్ని వేనోళ్ళ పొగడటమే గాక తలా కాస్త తమ చేయూత నిచ్చారు. ఫలితంగా మరో పది రోజుల్లో, రాఘవయ్య మాష్టారి పర్యవేక్షణలో, గ్రామానికి మధ్యగా ఉన్న ఖాళీ స్థలంలో, రెల్లు గడ్డితో కప్పబడిన 'హాస్పిటల్ భవనం' తయారయింది. వెదురు తడికలతో హాస్పిటల్‌ను డాక్టరు గారి కో గది, పరీక్షకో గది, మందూమాకుకో గది, పేషెంట్లు కూర్చోవటానికి వసారా—లాంటి వన్నీ ఉన్నంతలోనే సర్ది ఉన్నంతగా తీర్చి దిద్దారు.

డాక్టరుగారు పట్టణం వెళ్ళి తనకు కావలసిన సరంజామా అంతా తెచ్చి హాస్పిటల్‌లో పొందుపరిచారు. ఓ శుభసమయాన గ్రామ మునసబుగారు హాస్పిటల్‌కు ప్రారంభోత్సవం చేశారు.

అలా ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, మరెక్కడో చదివి సంస్కారాన్నలవరచుకొన్న రామం అబద్ధం చెప్పాలంటే ప్రజాసేవ కోసం, నిజం చెప్పాలంటే జీవనోపాధికోసం ఆ వూళ్ళో హాస్పిటల్ ప్రారంభించాడు.

తను నిజమౌతోందా అన్న తన కోరిక నిజమయి ప్రత్యక్ష సాక్షిగా మిగలగానే రామం ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. రాఘవయ్య మాష్టారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

రకరకాల మనస్తత్వాలను పరిశీలించి, వివిధ రకాల పేషెంట్లను పరీక్షించి డాక్టరుగా తన బాధ్యత నూటికి నూరు పాళ్ళా నిజాయితీగా నెరవేర్చి కాలక్షేపం చేయటమే గాక అంతో ఇంతో సంపాదించటమూ మొదలు పెట్టాడు రామం.

రామం పుణ్యమా అంటూ ఆ గ్రామం ఓ నెలరోజుల్నుంచి ఆరోగ్యంగా ఉంటోంది. ఈ నెల రోజులూ రామం హాస్పిటల్‌లోనే ఓ కుంపటి పెట్టుకుని తినో తినకో కాలక్షేపం చేశాడు. ఇక అలా కుదరటం లేదు. పేషెంట్ల రద్దీ ఎక్కువయింది. తీరుబడి తక్కువయింది. తన భార్య సీతను తీసుకు రావటానికి నిశ్చయించుకొన్నాడు రామం.

ఈ ముక్క మాష్టారి చెవిలోనూ, మునసబుగారి చెవిలోనూ వేశాడు. ఇద్దరూ ఆనందించి 'శుభం!' అన్నారు.

ఉండటానికి ఇల్లు లేదంటున్న రామానికి మునసబుగారు ఖాళీగా ఉన్న తమ 'గెస్ట్ హౌస్' లాంటి చిన్న ఇల్లును శుభ్రపరచి రామానికి ఇచ్చారు.

రామం కృతజ్ఞతగా మునసబుగార్ని చూసి నమస్కరించాడు.

మునసబుగారు చిద్విలాసంగా నవ్వారు—ప్రజాసేవ చేసే మీలాంటి వారికి గ్రామాధికారిగా మీకు కావలసిన సహాయాన్నందించటం నా కనీస కర్తవ్యం అన్నట్లు.

మరో మూడు రోజులకల్లా రామం ఊరుకు వెళ్ళి సీతను వెంటబెట్టుకొని వచ్చి కొత్త ఇంట్లో దిగాడు. మరో ఆరు రోజులు ఆనందంగా ఆరోగ్యంగా గడిచి పోయాయ్.

సీతను తీసుకువచ్చిన వారం రోజులకు క్రూరమునసబుగారు రామం 'కుశలం' కనుక్కోవటానికి రామం ఇంటికి వచ్చారు.

"సౌకర్యం బాగుందా డాక్టరుగారూ?" అని సాదరంగా ఆహ్వానించిన రామంతో అన్నారు మునసబుగారు.

"బాగుందండి!" రామం.

"ఇక్కడ చాలా బాగుంటుంది. అందుకే ఇక్కడ కట్టించాను ఈ ఇల్లు. ఈ ఇల్లంటే నాకు భలే ఇష్టం. మొన్నటివరకూ ఇక్కడే ఉండేవాణ్ణి. ఈ ఇల్లు కొంచెం ఇరుకుగా ఉందని ఈ మధ్యనే ఆ ఇంటికి వెళ్ళాను."

రామం ఏమీ మాట్లాడలేదు.

"ప్రాక్టీసు బాగా సాగుతోందా?" మునసబుగారే అన్నారు.

"మీ దయవల్ల!"

"మా దయ ఏముందండి, అది మీ చేతి చలవ!" చిరునవ్వు నవ్వారు మునసబుగారు పొగడ్తగా. ఇబ్బందిగా చూశాడు రామం, మునసబుగార్ని.


"అన్నట్లు ప్రక్క గ్రామం నుంచి కూడా పేషెంటు వస్తున్నారని విన్నాను నిజమా?" అన్నారు మునసబుగారు.

"నిజమేనండి!"

"శుభం!"

మరికొంచెం సేపు క్రూరమునసబుగారి మునలి సంభాషణ సాగాక సీత మునసబుగారికి రమానికి కాఫీ తీసుకువచ్చింది.

కాఫీ తెచ్చిన సీతను చూసి ప్రూన్పడి పోయారు మునసబుగారు. ఆందానికే నిర్వచనం చెప్పగల అందం సీతది. ఆ



## భూగర్భం నుంచి కరెంటు

మాగ్నెటో హైడ్రోడైనమిక్ విద్యుత్ జనరేటర్లను రూపొందించి, వానిని భారీ విస్తృత పారిశ్రామిక రంగంలో వినియోగించడంలో సోవియట్ యూనియన్ ప్రపంచంలో అగ్రస్థానం వహిస్తూ వుంది. ఈ జనరేటర్ల సాయంతో సరాసరి థర్మల్ శక్తి నుండి విద్యుత్ శక్తిని సృష్టించవచ్చు. 20,000 కిలోవాట్ల తొలి యం. హెచ్. డి. జనరేటర్ మాస్కో నగర విద్యుత్ సముదాయానికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తూ వుంది.

ఈ జనరేటర్‌ను ఇటీవల మరో కొత్త రంగంలో వినియోగించారు: అదే భూగర్భ విద్యుదన్వేషణా రంగం.

భూగర్భం నుండి ఒకటి, రెండు సెకండ్లలోనే శక్తివంతమైన విద్యుత్తును సేకరించడం సాధ్యమేనని ఈ జనరేటర్ రుజువు చేసింది. ఈ ప్రయోగం సందర్భంలో ప్రత్యేక విద్యుత్ పరిగ్రహణ పరికరాలను వాడడం జరిగింది. ఈ పద్ధతి ద్వారా భూమి పెంకులో 40 కిలో మీటర్ల అడుగున సేకరించబడిన, భూగర్భ విద్యుత్ విభాగం, భూగర్భంలో దాగిన అనేక పాతాళబిలాలను కనుగొనడానికీ, రాతి పొరల హద్దులను నిర్ధారించడానికీ శాస్త్రవేత్తలకు అవకాశం కల్పించింది.

## వెలుగు వెనక

అందాన్ని చూసి చిత్తరువే అయ్యారు మునసబుగారు.

“నా భార్య సీత మునసబుగారూ!” అని పరిచయం చేశాడు రామం.

చలనం తెచ్చుకున్న కుర్రమునసబుగారు సీతను చూశారు. కాఫీ కప్పులు టీపాయ్ మీద పెట్టి, నమస్కరించి లోపలకు వెళ్ళిపోయింది సీత. సీతనే చూస్తున్న కుర్ర మునసబుగార్ని ఉద్దేశించి అన్నాడు రామం, కొద్దిగా బిడియపడుతూ.

“ప్రేమించి పెళ్లి చేసుకున్నానండి!”

“చక్కగా ఉంది!” అన్నారు కుర్ర మునసబుగారు రామం వైపు చూడకుండా, సీత నుంచి దృష్టి మరల్చకుండా.

కుర్ర డాక్టరు తెగ ఇబ్బంది పడిపోయాడు. ప్రేమించి పెళ్లి చేసుకోవటం చక్కగా ఉందో లేక పెళ్లి చేసుకొన్న పెళ్లాం చక్కగా ఉందో అర్థం కాలేదు కుర్ర డాక్టరుకు.

మరి కొంచెంసేపు అన్యమనస్కంగా సంభాషణ సాగించిన కుర్ర మునసబుగారు ‘వెళ్ళి వస్తాను డాక్టరుగారూ!’ అన్నారు— లోపలి గదులవైపు చూస్తూ.

“అప్పుడప్పుడు వస్తూండండి!” అని ఆహ్వానించాడు రామం.

“తప్పకుండా!” అన్నారు కుర్ర మునసబుగారు లోపలి గదులవైపు నుంచి చూపు మరల్చకుండా, రామం వైపు చూడకుండా.

ఈ పద్ధతి సుతరామూ నచ్చలేదు కుర్ర డాక్టరుకు. అయినా మర్యాదగా మూడడుగులు మునసబుగారి వెనకే వేసి, మునసబుగార్ని సాగనంపాడు.

పాపం కుర్ర మునసబు— ఉద్యోగం మాత్రం గౌరవప్రదమైన మునసబుగిరీయే గాని వయసు మాత్రం గౌరవ అగౌరవాలు తెలియని సైలాపచ్చీసు కుర్రది. ఇంట్లో రంభ లాంటి భార్య ఉన్నా వీధిని కనబడే వయసులో ఉన్న అందమైన అమ్మాయిలను చూచి మనసు పాడుచేసుకొనే పాడు రోగం కలవారు కుర్ర మునసబుగారు. సీతను చూసిన మొదటి క్షణం నుంచీ ఆయన హృదయం లయ తప్పింది. అంతే గాకుండా ఆ హృదయపు చీకటి పొరలలో సీత రూపం అందంగా అలజడి రేపుతోంది. ఫలితంగా వారం రోజులు యమ యాతన అనుభవించారో లేక ఏ ఇతర యాతన అనుభవించారో తెలియదుగాని వారం రోజుల తరువాత కుర్ర డాక్టరుగారి ఇంటికి మళ్ళా వచ్చారు కుర్ర మునసబుగారు.

అప్పుడు డాక్టరుగారు ఇంట్లో లేరు. డాక్టరుగారు ఇంట్లో ఉండరని మునసబుగారికి తెలుసు.

“డాక్టరుగారు ఇంట్లో లేరండి!” అంది సీత.

చిరునవ్వు నవ్వి లోపలికి వచ్చి కూర్చున్నారు మునసబుగారు.

మునసబుగారు ఏం చెబుతారా అని ఆందోళనగా చూస్తోంది సీత. డాక్టరుగారి భార్యతో ఎలా మొదలు పెట్టాలా అని ఆలోచిస్తున్నారు కుర్ర మునసబుగారు.

కొద్ది క్షణాలనంతరం గుండెనిండా ధైర్యాన్ని నింపుకొన్న కుర్ర మునసబుగారు వాటినిండా గాలి పీల్చుకొని అన్నారు.

“మీకు కనకాభిషేకం చేయిస్తానండి!”

సీత ఆశ్చర్యపోయింది. సీతే కాదు ఎవరయినా ఆశ్చర్యపోతారు. గాలికి రోడ్లమ్మట తిరిగే ‘అవారా’ గాణ్ణి అమెరికా అధ్యక్షుణ్ణి చేస్తానంటే ఎవరయినా ఆశ్చర్యపోక ఆనందపడరు.

అలా ఉంది సీత పరిస్థితి.

“మీరు డాక్టరుగార్ని ప్రేమించి పెళ్ళి చేసుకొన్నారా?” అన్నారు కుర్రమునసబుగారు. మొదటి మాటకూ రెండోమాటకూ సంబంధం లేకుండా.

సీత ఏమీ మాట్లాడలేదు.

“మీరు చాలా అందంగా ఉన్నారు!”

(36వ పేజీ చూడండి)

## ఒలంపిక్ పోటీదార్లకు వసతి గదులు

ఒలంపిక్ గ్రామంలోని హోస్టళ్లకు ఫర్నిచరు నమూనాను ఎన్నుకోవడం జరిగింది. దీనికగాను జరిగిన పోటీలో అనేక విదేశీ సంస్థలు పాల్గొన్నాయి. సోవియట్‌లో తయారైన ఫర్నిచరు ఉత్తమమైనదిగా నిర్ణయించబడింది. క్రీడాకారులకు కేటాయించే గదులు లోపల సౌకర్యంగా వుండడమే గాక, చూపరులకు అందంగా వుండేలా తీర్చిదిద్దబడ్డాయి. ఒక గదిలో ఇద్దరు క్రీడాకారులు బసచేస్తారు. వీరిలో పొడవైన వారికి కూడా సరిపోయే విధంగా పడకలు ఏర్పాటు చేయబడ్డాయి. పడక ప్రక్కనే కుర్చీగా కూడా పనికివచ్చే బల్ల ఏర్పాటు చేయబడింది. ప్రతి ఒక్కరికీ ఒక వార్డ్‌రోబ్, ఒక అందమైన చిన్న బల్ల, మెత్తని కుర్చీలు గదిలో చాలా అందంగా అమరేలాగ ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటితోపాటు ఎలక్ట్రిక్ స్టౌతో కూడిన వంటగది, భోజన పదార్థాలు, భోజనశాల ఏర్పాటు జరిగింది. క్రీడాకారులు తమ స్వంత ఇండ్లలో వున్నట్లుగా చూడడానికి అవసరమైన సమస్త సదుపాయాలు కల్పించబడ్డాయి.

ఈ గదులలో క్రీడాకారుల తొలిజట్టు 1980 జూన్ 28 వ తేదీన ప్రవేశిస్తుంది.



శుభ వార్త

శరీరంలో ఏ భాగంలోనైనా,
వ్యాధి పేరేదైనా, అర్థం కాకపోయినా
డా॥ ఎన్. ఎస్. రావు, M.B.H.,R.M.P.
గారిని సంప్రదించండి.

గాస్ట్రిక్ ట్రబుల్స్, చర్మ వ్యాధులు, ఉబ్బసము, సుఖవ్యాధులు, నరాల బలహీనత, పిల్లలు లేనివారికి మా ప్రత్యేక చికిత్సలు కలవు.

N.B. నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. మదరాసు, బెంగుళూరు, ఆంధ్ర అంతట ముఖ్య కేంద్రాలలో క్యాంపులు గలవు. యోగ్యతా పత్రములు కలవు. మీ దగ్గరలో వున్న క్యాంపు డేటు కొరకు రిప్లయికార్డు వ్రాయండి.
పరీక్ష ఫీజు రు. **12**/- చికిత్సకు అదనం

హెడ్డాఫీసు : రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్,
చింతలబస్తి, 6-2-961, ఖైరతాబాద్,
హైదరాబాద్-500004, (ప్రిమియర్ కేఫ్ సందులో)



మీ అందరి
అభిమానాన్ని
చూరగొన్న....

సి.ఆనందారామం...
పరిమళాసోమేశ్వర్...
యద్దనపూడి సులోచనారాణి
మాదిరెడ్డి సులోచన..
వాసిరెడ్డి సీతాదేవి....
ఎన్.ఆర్.నంది, ఆదివిష్ణు..
మొదలగు ప్రముఖుల రచనలతో....
ఆఫ్ సెట్ ముఖచిత్రంతో... 1/4 డెమ్మీ సైజులో...
52 పేజీలతో.....

జ్యోతి వారపత్రిక

సరికొత్త పంథాలో
వస్తోంది!

వెల: 0-75 పైసలు.

జ్యోతి వారపత్రిక
P.B.No.387, చెట్లబజార్, గవర్నర్‌పేట, విజయవాడ-2.
ఫోన్:76770, ఎక్స్‌టెన్షన్-2.

DIMPLE


# వెలుగు వెనక

(18 వ పేజీ తరువాయి)

అన్నారు కుర్రమునసబుగారు మళ్ళా రెండో మాటకీ మూడో మాటకీ సంబంధంలేకుండా.

పరాయి పురుషుడు తన అందాన్ని పొగుడుతోంటే ఏ సంసార స్త్రీకైనా అసహ్యంతప్ప ఆహ్లాదం కలగదు. తన అందం మాటటుంచి ఆ మనిషిని చూస్తోంటే సీతకు అసహ్యం వేసింది.

"మీరు ఒకసారి ఊఁ అంటే మీకు కనకాభిషేకం చేయిస్తాము!" అన్నారు కుర్రమునసబుగారు మరల ఒకటి-నాలుగు మాటలకు బంధుత్వాన్ని కలగజేస్తూ.

సీత గుండెలు గుభేలు మన్నాయి.

సీత అమాయకురాలేంకాదు. డాక్టరు చదివిన ఓ కుర్రాణ్ణి ప్రేమించి, అతని చేత ప్రేమించబడి పెళ్ళి చేసుకొన్న అసాధ్యురాలు. కుర్రమునసబు మాటలోని 'ఊఁ!' అన్న అక్షరం అర్థం అర్థం కాకపోవటానికి ఆమేం పసిపాప కాదు – ప్రాయంలో ఉన్న పడతి.

కుర్రమునసబు వైపు భయం భయంగా చూసింది.

ఆయన కళ్ళల్లో ప్రస్ఫుటంగా ద్యోతకమవుతోన్న ఆకలి చూపులు ఆమెను మరింత వణికింప చేశాయి.

ఒక్కంగలో లోపలి గదిలోకి వెళ్ళిపోయి తలుపులు దభాల్న వేసుకొని గడియ పెట్టేసుకొంది.

ఊహించని ఈ పరిణామానికి మ్రాన్పడి పోయారు కుర్రమునసబుగారు.

ఆ సాయంత్రానికి-డాక్టరుగారు ఇంట్లో లేని సమయంలో మునసబుగారు డాక్టరుగారి ఇంటికి వెళ్ళారన్న సంగతి ఆనోటా ఈనోటా పాకి ఆ గ్రామం మ్రాన్పడి పోయింది.

హాస్పిటల్లో పేషెంట్లను పరీక్షించటం పూర్తయ్యాక, హాస్పిటల్ మూసి ఇంటికి వస్తున్న రామాన్ని ఆ గ్రామం అంతా ఆశ్చర్యంగానూ, సానుభూతిగానూ చూసింది.

ఇంటికి వచ్చాక, స్నాన పానాదులు పూర్తయ్యాక, మంచంమీద పడుకొన్న రాము గుండెలమీద తల పెట్టుకొని అంది సీత.